Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:7(1), July: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Publication Date: 2nd July 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.07.20.4.12.11

# మంగిపూడి వేంకట శర్మ గారి వీరమతి –ఒక పరిశీలన

డా.వి.కన్నం నాయుడు,లెక్చరర్,మహారాజ ప్రభుత్వ సంస్కృత కళాశాల,విజయనగరం

**కవి పరిచయం:**

శర్మగారు ఆధునిక యుగంలో కందుకూరి, చిలకమర్తి తర్వాత 3వ తరానికి చెందిన కవి. పశ్చిమ గోదావరి జిల్లా పిప్పర గ్రామంలో 1882 జనవరి 9న జన్మించారు. వీరు పెద్దగా చదువుకోకపోయినప్పటికీ పోతనలాగా సహజ పాండిత్యం కలిగినవారు. బాల్యం నుంచే కావ్యరచన ప్రారంభించి ఆధునిక యుగంలోని అన్ని ప్రక్రియల్లోనూ రచనలు చేశారు. వీరు సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినప్పటికీ సంస్కరణ దృక్పథం కలిగినవారు. హరిజనోద్ధరణ, స్త్రీ జనోద్ధరణ కాంక్షిస్తూ వారు అనేక రచనలు చేశారు. తెలుగు సాహిత్యంలో హరిజనోద్ధరణను కాంక్షిస్తూ రచనలు చేసిన వారిలో వీరు ప్రథములు. గాంధీజీ హరిజనోద్ధరణకు పూనుకోకముందే అస్పృశ్యతను నిరసిస్తూ "నిరుద్ధ భారతం" రాశారు. అస్పృశ్యత వల్ల భారతదేశ అభివృద్ధి నిరోధించబడిందని ఇందులో చెప్పారు. ఆనాడు స్త్రీల దయనీయ స్థితిని చూసి, వారి అభ్యున్నతిని కాంక్షిస్తూ "స్త్రీ ధర్మబోధిని, స్త్రీ నీతి కథామంజరి, బాల వితంతు విలాపం" మొ.న రచనలు చేశారు. సంఘ సంస్కరణ బాధ్యతను గుర్తించిన అద్భుతకవి శర్మగారు.

జాతీయోద్యమం, ఆంధ్రోద్యమం ముమ్మరంగా జరుగుతున్నపుడు వాటిని ప్రబోధిస్తూ శర్మగారు అనేక గ్రంథాలు రాసారు. అంతే కాకుండా పత్రికల్లో వీటికి సంబంధించిన కవితా ఖండికలు, గేయాలు, వ్యాసాలు తరచుగా రాసి ఆంధ్రదేశంలో గొప్ప కవిగా ప్రసిద్ధి పొందారు. జాతీయోద్యమాన్ని ప్రబోధిస్తూ వీరు రాసిన "మేలుకొనుమీ భరతపుత్రుడ" అనే గేయం, తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోరుతూ చేస్తున్న ఆంధ్రోద్యమంలో నాయకుల మధ్య ఏర్పడిన ప్రాంతీయ భేదాలను ఖండిస్తూ వీరు రాసిన "జో ఆంధ్రపుత్రుడా! జో మహాఘనుడా! జో అసమర్థుడా! జో దంభ పరుడా!" అనే సుదీర్ఘమైన జోలపాట చాలా ప్రసిద్ధమైనవి.

మంగిపూడి వేంకటశర్మగారు రుక్మిణీపరిణయం, పృథ్వీరాజు-తారాబాయి, వీరమతి, సహకారవిజయం, ధనాభిరామ, పుష్పవేణి అనే 6 నాటకాలు రాశారు. వీటిలో మొదటి నాలుగూ లభిస్తున్నాయి, చివరి రెండూ లభించలేదు. లభిస్తున్న నాలుగు నాటకాలూ చాలా వైవిధ్యభరితమైన ఇతివృత్తాలు కలిగినవి.

**వీరమతి** :-

ఇది చారిత్రక నేపథ్యంతో రాసిన గద్యపద్యాత్మక నాటకం.ఇందులో వీరం ప్రధాన రసం,5 అంకాలున్నాయి. అంకాలను రంగాలుగా విభజించారు.స్త్రీని ప్రధాన పాత్రగా చేసుకుని రాసిన నాటకమిది.వీరమతి నాయిక. ఆమె భర్త జగద్దేవుడు నాయకుడు. వీరమతి తన మానసంరక్షణ కోసం 12మంది పురుషులను కత్తితో నరికి చంపుతుంది.వీరోచితంగా పోరాడి తన భర్తను ఆపదల నుండి రక్షిస్తుంది. ఇటువంటి వీరమతి చరిత్ర భారతీయులకు ఆదర్శ ప్రాయమైంది.అందువల్లనే దుర్భాక రాజశేఖర శతావధాని గారు ఈమె చరిత్రను ఇతివృత్తంగా "వీరమతి"అనే పద్యకావ్యంగా 1924లో రాశారు. ఈ కావ్యావతారికలో శ్రీమతి బండారు అచ్చమాంబ గారు రాసిన "అబలా సచ్చరిత్ర

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:7(1), July: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Publication Date: 2nd July 2022
Publisher: Sucharitha Publication, India
Cover Page
DOI: http://ijmer.in.doi./2022/11.07.20.4.12.11

రత్నమాల"అనే గ్రంథంలోని వీరమతి చరిత్రను  ఆధారంగా చేసుకుని రాసినట్లు చెప్పుకున్నారు.మంగిపూడి వారు తమ నాటకంలో అబలా సచ్చరిత్ర రత్నమాల గురించి ప్రస్తావించలేదు.  కానీ ప్రాచీన నాటక సాంప్రదాయాన్ని అనుసరించి ఈ నాటకాన్ని నాంది,ప్రస్తావనలతో ప్రారంభించి భరతవాక్యంతో ముగించారు. అదేవిధంగా ఆలంకారిక సాంప్రదాయాన్ని అనుసరించి రాసింది కాదు. చారిత్రక నేపథ్యంతో రాసింది.అందువల్ల ఇందులో అర్థోపక్షేపాలు,పంచ సంధులు మొదలైనవి లేవు.

వీరమతి వీరవనిత. నాటకం పేరునుబట్టి నాయికా ప్రాధాన్యత గల నాటకం. ఈ పాత్ర ప్రథమాంకం 2వరంగంలో,ద్వితీయాంకం1వ,2వరంగాల్లో, తృతీయాంకం 2వ,5వ రంగాల్లో,చతుర్థాంకం 3వ రంగంలో,పంచమాంకం 1వ,3వ రంగాల్లో ఉంది.మిగిలిన  రంగాల్లో ఈ పాత్ర ప్రస్తావన చాలాచోట్ల కనిపిస్తుంది. ఈమె టుకటోడ దేశపు రాజైన విరజమహారాజు చెల్లెలు. ధారానగర మహారాజు కొడుకైన జగద్దేవుని భార్య. చిన్నప్పటి నుంచి అన్ని యుద్ధ విద్యల్లో ఆరితేరిన వీరవనిత.పాతివ్రత్యం,వినయం,సౌశీల్యం మూర్తీభవించిన స్త్రీ.చంపడానికి సిద్ధంగా ఉన్న హంతకుల నుంచి తన భర్తను కాపాడుకున్న ధీరవనిత. భర్త దేశ బహిష్కృతుడై ఒంటరిగా వేరే రాజ్యానికి బ్రతకడానికి వెళ్తున్నప్పుడు కష్టం,సుఖం అతనితో కలసి పంచుకోవాలని వెంట వెళ్లిన సహధర్మచారిణి. ఈ దంపతులిద్దరూ పట్టణ పురానికి వెళ్తున్నప్పుడు దారిలో ఇద్దరు బాటసారులను ఒక పులి బారినుంచి రక్షించే ప్రయత్నం చేస్తారు. ఆ ప్రయత్నంలో పులి జగద్దేవుని మీదకు దూకడానికి సిద్ధంగా ఉన్నప్పుడు వీరమతి తన బాణంతో దాన్ని చంపి,2వ సారి భర్తను రక్షిస్తుంది. అంతేగాకుండా జగద్దేవుని చంపడానికి అతని పెదతల్లి పంపిన హంతకులను ఒంటరిగాఎదిరించి కొందరిని చంపుతుంది. మిగిలిన వారు పారిపోతారు. ఈ విధంగా  వీరమతి తన సాహస పరాక్రమాలతో తన భర్తను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడిన గొప్ప వీరవనిత.

పట్టణ పురంలో ఉన్న జామోతి అనే వేశ్య వీరమతిని మాయమాటలు చెప్పి తన ఇంటికి తీసుకుని వెళ్ళినప్పుడు తానూ మోసపోయినట్లు గ్రహించి తిరిగి తన భర్తను చేరుకుంటానో,లేదోనని ఎంతగానో దిగులుపడుతూ ఇలా నిరాశ పడుతుంది." హా! జీవితేశ్వరా! అయ్యో! ఇక నెక్కడి జీవితేశ్వరుడు?నాకెక్కడి జీవితము?


"ఋణము దీఱిన ప్రియునికై హృదయమా! ని

తాంత సంతాపమునc గృశియింతు వేల?

కొలది నోములు నోచి యెక్కువ ఫలంబు

లాసc గొన నబ్బునే యడియాస గాక!"

లోకంలో ఏదైనా ప్రమాదం తటస్థించినప్పుడు మానవులకు వ్యతిరేకమైన ఆలోచనలు (Negative Thoughts) వస్తూ ఉంటాయి. అలాగే వీరమతి కూడ తాను ఆపదలో చిక్కుకున్నట్లుగా భావించి,ఇక భర్తను చూడలేనని,తనకు మళిజీవితం లేదని దుఃఖిస్తుంది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:7(1), July: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Publication Date: 2nd July 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.07.20.4.12.11

ఆ తరువాత లాలదాసు వీరమతి ఉన్న గదిలోకి ప్రవేశించి ఆమె సౌందర్యానికి దాసుడై తన కోర్కెను తీర్చమని ఎంతగానో బ్రతిమాలుతాడు. ఆమె అతనికి అనేక రకాలుగా నీతిబోధ చేసి వెనక్కి పంపించే ప్రయత్నం చేస్తుంది.చివరకు పరస్త్రీలను కామించి ఆపదలపాలైన పురుషులను గురించి చెప్పి అతన్ని భయపెట్టే ప్రయత్నం చేస్తుంది.

"గౌరి మోహించిన కమలాసను శిరంబు

ఖండింపలేదె శ్రీ కంధరుండు!

దారను బల మదోద్ధతిc గొన్న వాలిని

గెడపింపలేదె సుగ్రీవుడపుడు?

సీతామహాదేవిc జెరబట్టినట్టి యా

రావణుc దునుమడే రాఘువుండు?

పాంచాలిc జూచి కామించి వంచించిన

కీచకు భీముండు గెడపలేదె?

పరుల యిల్లాండ్ర కాసించి బ్రహ్మయైన

జెడుట నిక్కమ్ము సుమ్ము;నా నుడువులెల్ల

వినుము;మనమున నూహించి కొనుము;చనుము;

మంచి మార్గమ్మునను సంచరించి మనుము"

వీరమతి చెప్పిన పై మాటలకు లాలదాసు దుర్వ్యాఖ్యానం చేసి ఆమెను బలవంతం చేయడానికి ప్రయత్నిస్తాడు. పరపురుషుల స్పర్శను కూడా సహించని ఆమె వెంటనే తన ఒడ్డాణం ఒరలో ఉన్న కత్తిని తీసి అతన్ని నరికి చంపుతుంది. లాలదాసు చనిపోయిన విషయం అతని తండ్రి, పట్టణపుర దండనాథుడు అయిన డుంగరసికి తెలిసి గదిలో ఉన్న వీరమతిని చంపడానికి ఒకరి తరువాత ఒకరి చొప్పున 11 మంది భటులను లోపలికి పంపించే ప్రయత్నం చేస్తాడు.వీరమతి వారినందరినీ నరికి చంపి,ఇలా హెచ్చరిస్తుంది.

"వచ్చెడివాడు చచ్చుటయె వాస్తవమియ్యెడ బ్రహ్మ యడ్డమై

వచ్చిన,నింక నెందఱిటు వత్తురొ? చత్తురొ? యాడుదంచు నను

లొచ్చుగ నెంతురేమొ? తృటిలోపల మీ తలకాయ లెల్ల నే

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:7(1), July: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Publication Date: 2nd July 2022
Publisher: Sucharitha Publication, India
Cover Page
DOI: http://ijmer.in.doi./2022/11.07.20.4.12.11

డచ్చన గాయలాడెద;వియచ్చరు లచ్చెరువొంది మెచ్చగన్"

ఈ విషయం తెలుసుకున్న పట్టణ రాజైన జయసింహసిద్ధరాజు అక్కడికి వచ్చి ఆమె కోరిక ప్రకారం జగద్దేవుని తన సేవకుల ద్వారా వెతికించి,ఆమెకు చూపించడంతో వీరమతి చాలా సంతోషించి గదినుంచి బయటనున్న భర్త దగ్గరకు వస్తుంది.తన పాతివ్రత్య రక్షణకోసం లాలదాసుతో సహా 12మంది యోధుల్ని నరికి చంపుతుంది.

పట్టణపుర ప్రజలను రక్షించడానికి జగద్దేవుడు తాను దేవికి బలి అవుతానని చెప్పినప్పుడు ఆమె విషాదంతో,అతనితోపాటు తాను కూడా దేవికి బలి అవుతానని చెబుతుంది.దానికి జగద్దేవుడు పసిబాలుడైన తమ కుమారుని పెంచడానికి ఆమె జీవించి ఉండాలని చెప్పినప్పుడు వీరమతి భర్తలేకుండా స్త్రీ జీవించి ఉండడం అనవసరమని ఇలా చెబుతుంది.

"ధనమేల? సెఅజాణతన మేల? బలు గాణ

తన మేల? పతిలేని తరుణులకును

విరు లేల? వెలలేని సరు లేల? దరి లేని

సిరు లేల? పతిలేని చెలువలకును

హితు లేల? ప్రియ బంధు సుతు లేల? గుణసింధు

తతు లేల?పతిలేని యతివలకును

నగలేల ? జిగిc గుల్కు తొగలేల? తమిc గుల్కు

వగలేల? పతిలేని వనితలకును

భోగ్యవస్తువులవి యేల? భాగ్య మేల?

రాజ్యమది యేల? ప్రాజ్య సామ్రాజ్య మేల?

క్రీడ లవి యేల? మిద్దెలు మేడ లేల?

విద్య లవి యేల? పతిలేని పెలదులకును"

పతివ్రత లయిన స్త్రీలకు భర్త లేకుండా రాజ్యం, భోగభాగ్యాలు, సిరిసంపదలు ఏవీ అవసరంలేదని వీరమతి భావించి తానూ భర్తతో కలిసి చనిపోవడానికి సిద్ధమౌతుంది. అయితే శైశవప్రాయంలో ఉన్న తన కుమారుడైన జగద్ధవళుని తలచుకుని ఆమె మాతృహృదయం ఇలా తల్లడిల్లిపోతుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:7(1), July: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Publication Date: 2nd July 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.07.20.4.12.11

"నిత్యంబు నీకింక నెమ్మిమై దలయంటి
లాల పోసెడు  నట్టి లలన లెవరు?
క్రాలుఁగన్నులఁగాటుకను దీర్చి చిరుచుక్క
బొట్టుఁ బెట్టెడునట్టి బోటులెవరు?
మెఱుగు నూనియ రాచి కురులు పాటన చేసి
సొగసుగా జడవేయు సుదతు లెవరు?
అనురాగమున నెత్తుకొని ముద్దులాడుచు
బువ్వ దిన్పించెడు పొలతులెవరు?
లీల నుయ్యాలలో నుంచి లాలిపాడి
నిద్దురను జోపి లాలించు నెలఁత లెవరు?
క్రొత్త దళుకొత్తఁ గైసేసి కూర్మి పేర్మి
నాటలాడించి యలరెడు జోటు లెవరు?"

తమ కుమారుడు తల్లిదండ్రులు లేకుండా అష్టకష్టాలు పడి పెరిగేదానికంటే తమతో బాటు దేవికి బలి అయితే బాగుంటుందని చివరకు ఆమె నిర్ణయించుకుంటుంది. దేవికి బలి కాబోతూ, వచ్చే జన్మలో కూడా జగ్దదేవుడు తనకు భర్త కావాలని,జగద్ధవళుడు కుమారుడుగా జన్మించాలని,వచ్చే జన్మలో కూడా పరోపకారం కోసం తమ శరీరాలు త్యజించి పవిత్రతను పొందాలని ఇలా కోరుకుంటుంది.

"మాతరో!నిన్ను మేమొకటి మాత్రము వేడుచునుంటి మర్ధి
మేతరి జన్మమెత్తినను నిట్టులె యీతడు ప్రాణభర్తయై,
యీతడు పుత్త్రుడై మఱియు నిట్లు పరోపకృతిన్ గృతార్ధత
మా తనువుల్ పవిత్రతను మాన్యతఁ గాంచ ననుగ్రహించుమా!"

దీన్ని బట్టి వీరమతి జగ్దదేవుని పట్ల ఎంత గాఢానురాగం కలిగి ఉందో స్పష్టమౌతుంది.అయితే ఆమె అదృష్టం బాగుండి భర్తను చంపడానికి అతని శత్రువుల పన్నాగాన్ని జయసింహసిద్ధరాజు బయటపెట్టడంతో ఆమె,

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:7(1), July: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Publication Date: 2nd July 2022
Publisher: Sucharitha Publication, India
Cover Page
DOI: http://ijmer.in.doi./2022/11.07.20.4.12.11

ఆమె భర్త,ఆమె కుమారుడూ దేవికి బలి కాకుండా రక్షింపబడతారు. ఉదయాదిత్యుడు జగ్దదేవుని తిరిగి తన రాజ్యానికి ఆహ్వానించడంతో వీరమతి భర్తతో కలిసి అత్తమామలకు సేవ చేస్తూ సుఖంగా జీవిస్తుంది.

ఈ విధంగా ఈ నాటకంలో వీరమతి గొప్ప ధీరవనితగా,వీరవనితగా,పతివ్రతగా చిత్రింపబడింది.

**ఆధార గ్రంథాలు:-**

1. ఆంధ్ర నాటక సమీక్ష, శ్రీనివాస చక్రవర్తి, జయంతి పబ్లికేషన్స్, విజయవాడ, 1963.

2. కోలాచలం శ్రీనివాసరావు నాటక సాహిత్య సమాలోచనము, డా: ఎస్.గంగప్ప, శ్రీ వరలక్ష్మి ప్రెస్, హైదరాబాదు.

3. తెలుగు నాటక వికాసము, డా:పి.ఎస్.ఆర్.అప్పారావు, శివాజీ ప్రెస్, సికింద్రాబాదు, 1967.

4. బ్రహ్మశ్రీ అభినవ పోతన మంగిపూడి వేంకట శర్మగారి జీవిత చరిత్ర, కోగంటి దుర్గామల్లికార్జునరావు, విఘ్నేశ్వర గ్రంథమాల, పామర్రు, కృష్ణా జిల్లా, 1948.

5. వీరమతి, మంగిపూడి వేంకట శర్మ.

6. "వీరమతి"అనే పద్యకావ్యం, దుర్భాక రాజశేఖర శతావధాని-1924

7. "అబలా సచ్చరిత్ర రత్నమాల"-శ్రీమతి బండారు అచ్చమాంబ, ప్రథమ భాగం, కొమఱ్ఱాజు వినాయకరావు,అభ్యుదయ ప్రెస్ ,గవర్నరు పేట ,బెజవాడ 1935

8. "అబలా సచ్చరిత్ర రత్నమాల"-శ్రీమతి బండారు అచ్చమాంబ, రెండవ భాగం, Printed & Published, Through UTTAMAGRANDHALAYAM,145 Mint Street, Madras

9. పృథ్వి రాజు-తారాబాయి, మంగిపూడి వేంకట శర్మ, చింతామణి ముద్రాక్షరశాల, 1918.

10. సహకారవిజయము, మంగిపూడి వేంకట శర్మ, తూర్పు గోదావరి జిల్లా సహకార సమ్మేళనము వారిచే ప్రచురితము, ఆలమూరు, 1932.